# గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలి

- జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్. దీక్షితులు
- సింగరేణి ఉద్యోగుల కంపనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీల ముగింపు




**శామ్, సెప్టెంబర్27(కెరటం ప్రతినిధి)**

కార్పోరేట్ ఏరియా కేసిఓఏ క్లబ్ నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులుగా జరుగుతున్న కంపనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్. దీక్షితులు గారు పాల్గొని విజేతలైన క్రీడాకారులను, టీమ్ మేనేజ్మెంట్లను అభినంధించారు. ఈ సందర్భం గా జిఎం(పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్. దీక్షితులు మాట్లాడుతూ క్రీడకారులు గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో సమానముగా స్వీకరించాలని, ఓటమి చెందిన టీములు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని కోరారు. ఈ చెస్, క్యారమ్స్ మానసికముగా ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు కోల్ ఇండియా స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయంగా నిర్వహించే పోటీలలో కూడా పాల్గొని మరిన్ని పథకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలకు పెద్దపీట వేస్తున్నది అని క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని గొప్ప క్రీడాకారులు ఎదగాలని కోరారు. చెస్ పోటీలలో డి.కనకయ్య, ఆర్జి-1 ఏరియా, బి.శంకర్-ఆర్జి-3, బి.సత్యనారాయణ-మణుగూరు ఏరియా, ఎం.మహేందర్-ఆర్జి-1 ఏరియా, కే.రామ లక్ష్మా రెడ్డి- కార్పొరేట్ ఏరియా నుండి మొదటి 5 విజేతలుగా నిలిచారు. క్యారమ్స్ పోటీలలో సింగిల్స్ నందు సుజన్ కుమార్-శ్రీరాంపుర్ ఏరియా, మల్లేశ్-బెల్లంపల్లి ఏరియా విజేతలుగా, క్యారమ్స్ డబుల్స్ నందు సృజన్ కుమార్, రమేష్ శ్రీరాంపుర్ ఏరియా శివప్రతాప్, బి.శ్రీనివాస్ ఆర్జి-3, భూపాలపల్లి ఏరియా ఉద్యోగులు విజేతలుగా నిలిచారు. విజేతలకు ముఖ్య అతిధి జిఎం (పర్సనల్) సెక్యూరిటీ బి.ఆర్. దీక్షితులు, విశిష్ట అతిధులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ పోటీలలో విజయం సాదించిన కోల్ ఇండియా స్థాయిలో జరిగే చెస్, క్యారమ్స్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) సెక్యూరిటీ శ్రీ బి.ఆర్. దీక్షితులు గారితో పాటు ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డివై.పిఎం జికే.కిరణ్ కుమార్, యూనియన్ నాయకులు జే.బి.మోహన్, జివి.కృష్ణా రెడ్డి, యాకూబ్, వై.వేంకటేశ్వర రావు, విల్సన్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి.రమేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




# కిన్నెరసాని స్వచ్ఛమైన నీళ్లు అందించాలి

- మూడు నెలలుగా పోరాటం చేస్తున్నా పట్టించుకోవడం లేదు
- దేవుడైన ఆలకిస్తాడని ఉద్దేశంతో గణేషునికి నీళ్ళ బాటిల్‌లను అందించాం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్
- వినాయకుడికి బురద నీళ్ళ బాటిల్‌లను ఇచ్చి వినతి



**శామ్, సెప్టెంబర్27(కెరటం ప్రతినిధి)**

కిన్నెరసాని నుంచి సరఫరా నీళ్లు బురదమయంగా అవుతున్నాయని మూడు నెలలుగా ఈ విషయంపై పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ పాలకపక్షం, అధికారులు పట్టించుకోవడం లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం స్థానిక మధుర బస్తిలో వినయ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి కిన్నెరసాని నీరు స్వచ్ఛమైనది శుభ్రమైన నీళ్లు అందించేలా దయ చూపమని కోరుతూ బురద నీళ్ళ బాటిల్‌లను వినాయకుడి విగ్రహానికి అందజేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణ ప్రజలకు సరఫరా అయ్యే కిన్నెరసాని నీళ్లు అధ్వాన్నంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేసిన అధికారుల పనితీరు మారలేదని, అదేవిధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఎన్ని పోరాటాలు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, పట్టణ ప్రజల ఇబ్బందులను దేవుడైన ఆలకిస్తాడని ఉద్దేశంతో చివరకు వినాయకుడికి నీళ్ళ బాటిల్‌లను అందించామని తెలిపారు. ఇకనైనా జిల్లా అధికారులు మేల్కొని స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు తరపున అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,శంకర్,సమీర్ తదితరులు పాల్గొన్నారు



# భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి
- శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా భక్తులు సహకరించాలి
- కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె.వి. రంగాకిరణ్

**శామ్, సెప్టెంబర్27(కెరటం ప్రతినిధి)**



తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తి భావంతో పూజలు అందుకున్న వరసిద్ధి వినాయకుని నిమజ్జన వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా భక్తులు సహకరించాలని కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె.వి. రంగాకిరణ్ తెలిపారు. ఈ మేరకు చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తన నివాసం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు భక్తులు అధికార యంత్రాంగం, ఉత్సవ కమిటీ వారి సూచనలు పాటించాలని తెలిపారు. 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారని, తదుపరి గణనాథుడు గంగమ్మ వడికి చేర్చుతున్నారని చెప్పారు. నిమజ్జన ప్రాంతాలలో బారికేండిగ్ దాటి భక్తులు రావొద్దని చెప్పారు. భక్తులు నిమజ్జన ప్రాంతాల్లో నీళ్లలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు పాటించాకని చెప్పారు. సర్వమత సామరస్యాన్ని పాటిస్తూ అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెవి రంగా కిరణ్ పేర్కొన్నారు.




# ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపిన ఎండి.రజాక్, కాపు కృష్ణ

**శామ్, సెప్టెంబర్27(కెరటం ప్రతినిధి)**



2022వ సం. లాభాలలో వాటాను ముఖ్యమంత్రితో మాట్లాడి 32% ప్రకటింపజేసి చరిత్రలో నిలిచిపోయే విధంగా సింగరేణి చరిత్రలో అత్యధకంగా ఇప్పించ డానికి కృషిచేసిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని హైదరాబాద్‌లో వారి నివాసంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసి డెంట్ కెంగర్ల మల్లయ్యలు వారితో పాటు సెంట్రల్ కమిటీ నాయకులు, అన్ని ఏరియాల వైస్ ప్రసిడెంట్లు కలిసి అభినందనలు తెలియజేశారు. కొత్తగూడెం ఏరియా నుండి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ మర్యాదపూర్వకంగా కవితక్కని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటరా వుని కూడా కొత్తగూడెం ఏరియా నాయకులు కలవడం జరిగింది. 21.09.2023న సింగరేణి కార్మికులకు రావాల్సిన 23 నెలల అరియర్స్ కూడా కవితమ్మ ముఖ్యమంత్రితో మాట్లాడి ఇప్పించారు. అలాగే ఆమె కృషివల్లనే ఈనాడు సింగరేణి కార్మికులకు ముఖ్యమైన అనేక హక్కులు సాధించ బడ్డాయని, భవిష్యత్‌లో కూడా కవితక్క నాయకత్వంలో సింగరేణి కార్మికులు ముఖ్యమంత్రికి అండగా నిలిచి సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని, కొత్తగూడెం టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ ఎండి రజాక్ తెలిపారు.